# శ్రీ దత్త సహస్రనామ స్తోత్రమ్

గుంటూరు మండలస్థ మట్టిపూడి గ్రామ నివాసినః

చెఱువు సీతారామయ్య సమాహ్వాయస్య దత్తపుత్త్రేణ

చెఱువు భగవానులు ఇతి నామధేయేన ప్రకటితమ్

**శాలిశకాత్ ౧౮౯౦ జ్యేష్ఠః (క్రీస్తు శకాత్ జూన్ ౧౯౬౮)**

# శ్రీ దత్త సహస్రనామ స్తోత్రమ్

గుంటూరు మండలస్థ మట్టిపూడి గ్రామ నివాసినః
చెఱువు సీతారామయ్య సమాహ్వాయస్య దత్తపుత్రేణ
చెఱువు భగవానులు ఇతి నామధేయేన ప్రకటితమ్

**శాలిశకాత్ ౧౮౯౦ జ్యేష్ఠః (క్రీస్తు శకాత్ జూన్ ౧౯౬౮)**

# మున్నుడి

*అశేషాంధ్ర ఆస్తిక మహాశయులకు వందనములు.*

ఆర్యులారా! తల్లిదండ్రులకంటెను త్రిమూర్తిస్వరూపుడైన గురువే అధికుఁ డని శాస్త్రవచనము. అందునా కోటికోటిజన్మల యజ్ఞానాంధకారమును బోకార్చి, జ్ఞానచక్షువులను దెఱిపించి, మానవుని మహనీయుఁడుగా దీర్చిదిద్ది, జీవన్ముక్తిని బ్రసాదించుటతోఁ బాటు శిష్యునిఁ దనయంతవాఁడు కానొనరించు సద్గురుఁడు సాక్షాత్తుగా భగవంతుఁడే. అట్టి సద్గురువులకెల్ల రారాజు శ్రీ దత్తాత్రేయస్వామివారు. ఆ దేవదేవుని కరుణాకటాక్ష వీక్షణములను బడసినవా రైహికభోగభాగ్యము లనుభవించుచున్నప్పటికిన్ని పారమార్థికపురోగతికిఁ దప్పకుందురని పెక్కండ్రెఱుంగరు. వారి చల్లని చూపు జాతకదోషములను, పిశాచబాధలను, ఆధివ్యాధులను, శత్రుపీడ లను సహితము పటాపంచలు సేయఁజాలును.

అట్టి సద్గురుసమ్రాట్టయిన శ్రీ దత్తు ననునిత్యమారాధించుటకీ చిన్నిపొత్తము సహకరింపగలదను ప్రత్యయముతో దీనిని సమర్పించుచున్నాను. మొదట శంకరయ్య అనువానికి శ్రీదత్తాత్రేయులవారు స్వప్నదర్శనమొసఁగి దీని నుపదేశించిరి. తదుపరి మా నాయనగారైన కీ.శే.తాడేపల్లి వెంకటేశ్వర్లుగారి స్వగ్రామమైన మఱ్ఱిపూడి (గుంటూరుజిల్లా బాపట్లదగ్గఱ) వాస్తవ్యుఁడైన సద్బ్రాహ్మణుఁడు శ్రీమాన్ చెఱువు భగవానులుగారు ఆ స్తోత్రమును గూర్చి విని, దానిని సంపాదించి క్రీ.శ. ౧౯౬౮

జూన్‌మాసమున తెనాలి పట్టణమునందలి కల్యాణీ ముద్రాక్షరశాలలో ముద్రింపించిరి. వర్తమాన కాలములో దత్తాత్రేయసహస్రనామములని లోకోపయోగము నందున్న పాఠమునకున్ను దీనికిన్ని పోలికలు లేవు.

శ్రీదత్తులవారు స్వయముగా బోధించినదగుటఁ జేసి ఈ స్తోత్రమునకున్న మహిమ అపారమని యెఱుంగునది. "ఆస్తికమహాశయులీ అమూల్యగ్రంథమును నిత్య పారాయణమున కుపయోగించి ఐహికాముష్మిక హితపరంపరలను బ్రాపించెదరు గాక" అని నిండుమనముతో ఆశాసించుచున్నాఁడను.

**శ్రీ విజయ వైశాఖము** — ***ఇట్లు భవదీయుఁడు***

**మే, ౨౦౧౩** — ***బుధజన విధేయుఁడు***

***తాడేపల్లి లలితాబాలసుబ్రహ్మణ్యాము***

ఓమ్

# శ్రీదత్త సహస్రనామస్తోత్రమ్

## పూర్వపీఠికా

శ్లో॥ కదాచిచ్ఛంకరాభిఖ్యశ్చింతయామాస మానసే ।
కిం సాధితం మయా లోకే పూజనైశ్చైవ వందనైః ॥ ౧

**తాత్పర్యము :** ఒకప్పుడు శంకరుఁడనువాడు తన మనస్సులో " దేవతలకు పూజా నమస్కారాదికములు చేసి నేనీ జీవితమునందేమి సాధించితిని ?" అని చింతించెను.

శ్లో॥ బహుకాలే గతే తస్య దత్తాత్రేయో మహామునిః ।
స్వప్నే దర్శయామాస దివ్యం రూపమనుత్తమమ్ ॥ ౨

**తాత్పర్యము :** పెద్దకాలము కడచిన తదుపరి భగవంతుఁడైన శ్రీ దత్తాత్రేయ మహర్షులవారు శ్రేష్ఠమున్ను దివ్యమున్ను అయిన స్వరూపముతో అతనికి దర్శనము నొసంగిరి.

శ్లో॥ ఉవాచ శంకర స్తోత్రం మమైతదవధారయ ।
ప్రాప్స్యసే త్వం సర్వసిద్ధిం స్తోత్రమేవాఽత్ర కారణమ్ ॥ ౩

**తాత్పర్యము :** దర్శనమిచ్చి ఇట్లనిరి. "ఓయీ ! శంకరా ! నా యీ స్తోత్రము నాలకింపుము. దీని మూలమున నీకు సర్వమున్ను సిద్ధింపఁగలదు.

శ్లో॥ ఉపదేక్ష్యే దత్తనామ సహస్రం దేవపూజితమ్ ।

జ్ఞాతుం వక్తుమశక్యం చ రహస్యం మోక్షకామదమ్ ॥ ౪

**తాత్పర్యము :** శ్రీ దత్తునివైన వేయిపేర్లతో కూడుకొన్న స్తోత్రమును నీకిప్పుడు ఉపదేశించెదను. ఇది దేవతలచేత సహితము పూజింపఁబడునది. తెలిసికొనుటకుఁ గానీ, పలుకుటకుఁగానీ దుష్కరమైనది (భాగ్యశాలులకుఁ దప్ప ఆ సంకల్పము కలగదని భావము). ఇది రహస్యమైనది మఱియు మోక్షేచ్ఛను కలిగించునది.

శ్లో॥ జపేషు పుణ్యతీర్థేషు చాంద్రాయణశతేషు చ ।
యజ్ఞవ్రతాదిదానేషు సర్వపుణ్యఫలప్రదమ్ ॥ ౫

**తాత్పర్యము :** ఇది ఎల్లఱకున్ను జపముల కంటెను, పవిత్ర తీర్థముల కంటెను, చాంద్రాయణాదికములైన నూఱుతెఱఁగుల ప్రాయశ్చిత్తముల కంటెను, యజ్ఞముల కంటెను, వ్రతముల కంటెను, దానముల కంటెను ఎక్కుడు పుణ్యఫలము నొసంగఁ జాలునది.

శ్లో॥ దశవారం జపేన్నిత్యం సర్వం సిధ్యత్యసంశయమ్ ।
ఏకేనోచ్చారమాత్రేణ తత్స్వరూపం లభేన్నరః ॥ ౬

**తాత్పర్యము :** దీనిని దినమునకు ౧౦ మారులు జపించినచో కోరినదెల్ల సిద్ధించును. ఒక్కసారి చదివినను శ్రీ దత్తదర్శనమగును. ఇందనుమానము లేదు.

శ్లో॥ యోగత్రయం చ లభతే సర్వం యోగాన్న సంశయః ।
మాతాపితృస్వస్రూణాం చ హత్యాదిర్వా వినశ్యతి ॥ ౭

**తాత్పర్యము :** దీని యావజ్జీవిత పారాయణము వలన మాతృహత్య, పితృహత్య, భ్రాతృహత్య, సోదరీహత్య వంటి మహాపాతకములు సహితము నివర్తించును. నిష్కామముగా జపించువారికి భక్తి-జ్ఞాన-కర్మయోగములు ఏకకాలములో సిద్ధించును. ఇం దనుమానము లేదు.



శ్లో॥ అనేన యః కిముక్త్వా రౌరవం నరకం వ్రజేత్ ।
పఠితవ్యం శ్రావితవ్యం శ్రద్ధాభక్తిసమన్వితైః ॥ ౮

**తాత్పర్యము :** "ఈ దత్తసహస్రనామావళి నిష్ప్రయోజన"మని ఎవ్వఁడు పలుకునో వాఁడు రౌరవాది నరకములకుఁ బోవును. శ్రీ దత్తునియందు శ్రద్ధాభక్తులు గలవారు తాము చదివి ఇతరులకు సహితము దీనిని వినిపింపవలెను.

శ్లో॥ సంకులీకృతపాపైశ్చ మలినీకరపాతకైః ।
పాపకోటిసహస్రైశ్చ ముచ్యతే నాఽత్ర సంశయః ॥ ౯

**తాత్పర్యము :** తెలిసి చేసినవి, తెలియక చేసినవి, ఒక్కఱుగా చేసినవి, సామూహికముగా చేసినవి, స్వయముగా చేసినవి, చేయుటకై ఇతరులను ప్రేరించినవి, వాక్కుతో చేసినవి, మనస్సుతో చేసినవి, తన కొఱకు చేసినవి, ఇతరుల కొఱకు చేసినవి ఇత్యాదిగా గల నానావిధములైన పాపముల నుండియు, మనస్సును మలినీకరించు పాతకముల నుండియు, అట్టి వేయికోటుల మహాపాపముల నుండియు, దీని పారాయణ ద్వారమున మానిసి విముక్తుఁడగును. ఇం దనుమానము లేదు.

శ్లో॥ యద్గృహే సంస్థితం స్తోత్రం దత్తనామ్నాం సహస్రకమ్ ।
సర్వవశ్యాదికర్మాఽపి సముచ్చార్య జపేద్ధ్రువమ్ ॥ ౧౦

**తాత్పర్యము :** ఈ దత్తసహస్రనామావళి ఏ యింట నుండునో అచట వశీకరణాది మంత్రముల జపము శీఘ్రఫలమిచ్చును.

శ్లో॥ తత్కార్యం చైవ లభతే మోక్షవాన్ యోగవాన్ లభేత్ ।
సర్వాన్ కామానవాప్నోతి దత్తాత్రేయ ప్రసాదతః ॥ ౧౧

**తాత్పర్యము :** దీని పారాయణము చేత మనుష్యునకు దత్తానుగ్రహము కలిగి, 8

కోరిన కోర్కులు తీఱి, తన సంకల్పించిన కార్యములన్నియు నెఱవేఱుటయే కాక యోగ సిద్ధుఁడున్ను, ముక్తుఁడున్ను కాఁగలఁడు.

**మూ.** అస్య శ్రీ దత్తాత్రేయ సహస్రనామ స్తోత్రమాలా మహామంత్రస్య బ్రహ్మరుద్రౌ ఋషీ – గాయత్రీచ్ఛందః – శ్రీదత్త పరమపురుష పరమహంస పరమాత్మా దేవతా. హంసో హంసాయ ఇతి బీజమ్. సోఽహం సోఽహం చ ధీమహీతి శక్తిః. హంసస్సోఽహం ప్రచోదయాదితి కీలకమ్. శ్రీ పరమపురుష పరమహంస పరమాత్మ ప్రీత్యర్థే శ్రీ దత్తసహస్రనామ స్తోత్రమాలామహామంత్ర జపే వినియోగః.

**అథ కరన్యాసః**

ఓం సోఽహం గణేశాయ అంగుష్ఠాభ్యాం నమః

హంసః ప్రజాపతయే తర్జనీభ్యాం నమః

హంసో మహావిష్ణవే మధ్యమాభ్యాం నమః

హంస శ్శంభవే అనామికాభ్యాం నమః

హంసః ప్రజాపతయే కనిష్ఠికాభ్యాం నమః

హంసో గురవే కరతల కరపృష్ఠాభ్యాం నమః

**అథ హృదయాది న్యాసః**

ఓం హంసస్సోఽహం శ్రీ పరమాయ హృదయాయ నమః

హంసస్సోఽహం పురుషాయ శిరసే స్వాహా

హంసస్సోఽహం పరమహంసాయ శిఖాయై వషట్

హంసస్సోఽహం దత్తాత్రేయాయ కవచాయ హుమ్

హంసస్సోఽహం పరమాత్మనే నేత్రత్రయాయ వౌషట్



హంసస్సోఽహం ప్రచోదయాత్ అస్త్రాయ ఫట్

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

**అథ ధ్యానమ్**

శ్లో॥ బాలార్కప్రభమింద్రనీల జటిలం–భస్మాంగ రాగోజ్జ్వలం
శాంతం నాదవిలీన చిత్తపవనం–శార్దూల చర్మాంబరమ్ ।
బ్రహ్మజ్ఞై స్సనకాదిభిః పరివృతం–సిద్ధై స్సమారాధితం
దత్తాత్రేయముపాస్మహే హృది ముదా–ధ్యేయం సదా యోగిభిః ॥

**మూ.** తతో లమితి పంచపూజాం కృత్వా గురు–దేవతా–ఆత్మనామ్ ఐక్యం విభావ్య, స్థిరచిత్త స్సన్ నామస్తోత్రజపం కుర్యాత్.

# అథ స్తోత్రప్రారంభః

శ్రీమాన్ దేవో విరూపాక్షో నిపుణః పురుషోత్తమః

బ్రహ్మోఽక్షరో యతిర్నాథో దీనబంధుః కృపానిధిః ౧

సారస్వతో ముని ర్ముఖ్య స్తేజస్వీ భక్తవత్సలః

ధర్మాధర్మమయో ధర్మో ధర్మదో ధర్మభావనః ౨

భాగ్యదో భోగదో భోగీ భాగ్యవాన్ భానురంజనః

భాస్కరో భయహర్తా చ భవభూ ర్భవతారణః ౩

కృష్ణో లక్ష్మీపతిర్దేవః పారిజాతాపహారకః

సహ్యాద్రినిలయ శ్శంభు ర్వేంకటాచల వాసకః ౪

కోల్హాపురశ్రీజపవాన్ మాహురోర్జితభిక్షుకః

సేతుతీర్థ విశుద్ధాత్మా రామధ్యాన పరాయణః ౫

రామచిత్తో రామగురూ రామాత్మా రామదైవతః

రామశిష్యో రామరాజో రామైకాక్షర తత్పరః ౬

శ్రీరామచంద్ర విఖ్యాతో రామమంత్రాబ్ధిపారగః

రామభక్తో రామసఖో రామవాన్ రామహర్షణః ౭

అనసూయాత్మజో దేవో దత్త ఆత్రేయనామకః

సురూపః సుమతిః ప్రాజ్ఞః శ్రీదో వైకుంఠవల్లభః ౮

విరాజస్థానకః శ్రేష్ఠ స్సర్వో నారాయణః ప్రభుః

కర్మజ్ఞః కర్మనిరతో నృసింహో వామనోఽచ్యుతః ౯

కవిః కావ్యో జగన్నాథో జగన్మూర్తి రనామయః

మత్స్యః కూర్మో వరాహశ్చ హరిః కృష్ణో మహాస్మయః ౧౦

రామో రామో రఘుపతిర్బుద్ధః కల్కిర్జనార్దనః

గోవిందో మాధవో విష్ణుః శ్రీధరో దేవనాయకః ౧౧

త్రివిక్రమః కేశవశ్చ వాసుదేవో మహేశ్వరః

సంకర్షణః పద్మనాభో దామోదరవర శ్శుచిః ౧౨

శ్రీశైలవనచారీ చ భార్గవస్థానకోవిదః

అహోబలనివాసీ చ స్వామిపుష్కరిణీప్రియః ౧౩

కుంభకోణ నివాసీ చ కాంచీవాసీ రసేశ్వరః

రసానుభక్త స్సిద్ధేశ స్సిద్ధిమాన్ సిద్ధివత్సలః ౧౪

సిద్ధరూప స్సిద్ధనిధి స్సిద్ధాచార ప్రవర్తకః

రసాహారో విషాహారో గంధకాది ప్రవేశకః ౧౫

యోగీ యోగపరో రాజా ధృతిమాన్ మతిమాన్ సుఖీ

బుద్ధిమాన్ నీతిమాన్ బాల ఉన్మత్తో జ్ఞానసాగరః ౧౬

యోగిస్తుతో యోగివంద్యో యోగిచంద్రో యతీశ్వరః

యోగాదిమాన్ యోగరూపో యోగీ యోగిసుపూజితః ౧౭

కృష్ణయోగీ దృఢప్రజ్ఞో లంబికాయోగవాన్ దృఢః

ఖేచరశ్చ ఖగః పూషా రశ్మిమాన్ భూతభావనః ౧౮

బ్రహ్మణ్య స్సనకాదీడ్యః శ్రీపతిః కార్యసిద్ధిమాన్
స్పృష్టాస్పృష్ట విహీనాత్మా యోగజ్ఞో యోగమూర్తిమాన్ ౧౯
మోక్షశ్రీ ర్మోక్షదో మోక్షీ మోక్షరూపో విశేషవిత్
సుఖప్రద స్సుఖ స్సౌఖ్య స్సౌఖ్యరూప స్సుఖాత్మకః ౨౦
రాత్రిరూపో దివారూప స్సంధ్యాత్మా కాలరూపకః
కాలః కాలవికర్షశ్చ బలప్రభు రతుల్యకః ౨౧
సహస్రశీర్షా పురుషో వేదాత్మా వేదపారగః
సహస్ర చరణోఽనంత స్సహస్రాక్షో జితేంద్రియః ౨౨
స్థూల స్సూక్ష్మో నిరాకారో నిర్మోహో భక్తమోహనః
మహీయాన్ పరమాణుశ్చ జితక్రోధో భయాపహః ౨౩
యోగానంద ప్రదాయీ చ యోగో యోగ విశారదః
నిత్యో నిత్యాత్మవాన్ యోగీ నిత్యపూర్ణో నిరామయః ౨౪
దత్తాత్రేయో దేవదత్తో యోగీ పరమభాస్వరః
అవధూత స్సర్వనాథః సత్కర్తా పురుషోత్తమః ౨౫
జ్ఞానీ లోకవిభుః కాంత శ్శీతోష్ణ సమబుద్ధికః
విద్వేషిజన సంహర్తా ధర్మబుద్ధి ర్విచక్షణః ౨౬
నిత్యతృప్తో విశోకశ్చ ద్విభుజః కామరూపకః
కల్యాణాభిజనో ధీరో విశిష్ట స్సువిచక్షణః ౨౭
శ్రీమద్భాగవతార్థజ్ఞో రామాయణ విశేషవిత్
అష్టాదశ పురాణజ్ఞ షడ్దర్శన విజృంభకః ౨౮
నిర్వికల్ప స్సురశ్రేష్ఠ ఉత్తమో లోకపూజితః



గుణాతీతో గుణీ పూర్ణో బ్రహ్మణ్యో ద్విజసంవృతః ౨౯
దిగంబరో మహాజ్ఞేయో విశ్వాత్మా చ పరాయణః
వేదాంత శ్రవణో వేదీ కళావాన్ నిష్కళంకవాన్ ౩౦
మితభాష్యో మితాభాషీ సౌమ్యో రామో జయ శ్శివః
సర్వజిత్సర్వసౌభద్రో జయాకాంక్షీ సుఖావహః ౩౧
ప్రత్యర్థికీర్తిసంహర్తా మందారార్చితపాదుకః
వైకుంఠవాసీ దేవేశో విరజాస్నానమానసః ౩౨
శ్రీమేరునిలయో యోగీ బాలార్కసమకాంతిమాన్
రక్తాంగః శ్యామలాంగశ్చ బహువేషో బహుప్రియః ౩౩
మహాలక్ష్మ్యన్నపూర్ణేశః స్వధాకారో యతీశ్వరః
స్వర్ణరూపః స్వర్ణదాయీ మూలికాయంత్రకోవిదః ౩౪
అచింత్యమూలికాయంత్రో భక్తాభీష్టప్రదో మహాన్
శాన్తాకారో మహామాయో మాహురస్థో జగన్మయః ౩౫
మహాశనశ్చ సూక్ష్మాశీ నిరాహారో నిరుద్యమః
ధ్యానాత్మా ధ్యానయోగాత్మా ధ్యానస్థో ధ్యానతత్పరః ౩౬
సత్యధ్యాన స్సత్యమయ స్సత్యరూప నిజాకృతిః
త్రిలోకగురు రేకాత్మా భస్మోద్ధూళితవిగ్రహః ౩౭
ప్రియాప్రియ సమః పూర్ణో లాభాలాభ సమప్రియః
సుఖదుఃఖ సమో ధీమాన్ హితాహిత సమప్రియః ౩౮
గురుర్బ్రహ్మా విష్ణుశ్చ మహావిష్ణు స్సనాతనః
సదాశివో మహేంద్రశ్చ గోవిందో మధుసూదనః ౩౯

కర్తా కారయితా రుద్ర స్సర్వచారీ చ యాచకః
సంపత్ప్రదో వృష్టిరూప స్తపోరూప స్తపఃప్రియః ౪౦
తపోమూర్తి స్తపోరాశి స్తపస్వీ చ తపోధనః
తపోమయ స్తపశ్శుద్ధో జనకో విశ్వసృడ్విధిః ౪౧
తపస్సిద్ధ స్తపస్సాధ్య స్తపఃకర్తా తపఃక్రతుః
తపశ్శమ స్తపఃకీర్తి స్తపోదార స్తపోమయః ౪౨
తపోరేతా స్తపోజ్యోతి స్తప ఆత్మాఽత్రినందనః
నిష్కల్మషో నిష్కపటో నిర్విఘ్నోఽధర్మభీరుకః ౪౩
వైద్యుత స్తారకః కర్మవైదికో బ్రాహ్మణో యతిః
నక్షత్రతేజా దీపాత్మా పరిశుద్ధో విమత్సరః ౪౪
జటీ కృష్ణాజినధరో వ్యాఘ్రచర్మధరో వశీ
జితేంద్రియ శ్చీరవాసా శ్శుక్లవర్ణోఽమ్బరో హరిః ౪౫
చంద్రానుజ శ్చంద్రముఖ శ్శుక్లయోగీ వరప్రదః
దివ్యయోగీ పఞ్చతపా మాష ష్షాడ్వత్సరాసనః ౪౬
భూతజ్ఞో వర్తమానజ్ఞ ఏష్యజ్ఞో ధర్మవత్సలః
ప్రజాహిత స్సర్వహిత శ్చాఽనిన్ద్యో లోకవందితః ౪౭
ఆకుంచయోగ సంబద్ధ మలమూత్ర రసాదికః
కనకీభూత నిలయో జయో యోగవిచక్షణః ౪౮
శకటాది విశేషజ్ఞో లంబికా నిత్యతత్పరః
ప్రపంచరూపీ బలవాన్ ఏకకౌపీన వస్త్రకః ౪౯
దిగంబర స్సోత్తరీయ స్సజటీ సకమండలుః



నిర్దండశ్చ సదండశ్చ స్త్రీవేషీ పురుషాకృతిః ౫౦
తులసీకాష్ఠమాలీ చ రౌద్రః స్ఫటికమాలికః
నిర్మలిక శ్శుద్ధతరః స్వేచ్ఛామరణవాన్ పరః ౫౧
ఊర్ధ్వపుండ్ర స్త్రిపుండ్రాంకో ద్వంద్వహీన స్సునిర్మలః
నిర్జట స్సజటోఽహేయో భస్మశాయీ సుభోగవాన్ ౫౨
మూత్రస్పర్శో మలస్పర్శో జాతిహీన స్సునిర్మలః
అభక్ష్యభక్షో నిర్భక్షో జనదూషిత దేహవాన్ ౫౩
భూషణదూషణ సమః కాలోఽకాలో దయానిధిః
బాలప్రియో బాలకవి ర్బలవాన్ అతిబాలకః ౫౪
బాలక్రీడో బాలరతో బాలసంఘవృతో బలీ
బాలలీలా వినోదశ్చ కర్ణాకర్ణార్ష్టి కారకః ౫౫
రథ్యానీక వణిక్పణ్యో గుడసూపాద్య భక్షకః
బాలక్రీడిత సంహృష్టో ముష్టియుద్ధకర శ్చలః ౫౬
అదృశ్యో దృశ్యమానశ్చ ద్వంద్వయుద్ధ ప్రవర్తకః
పక్వాయమానో బాలాఢ్యో హాసబాల సుసంగతః ౫౭
ప్రత్యాగతః పునర్గచ్ఛన్ శ్చక్రబాహు ర్మనఃఫలః
చోరవద్ధృత సర్వస్వో జడతాడిత దేహవాన్ ౫౮
ప్రహసన్ ప్రవదో దత్తో దివ్యమంగళ విగ్రహః
మాయాబాలశ్చ మాయావీ పూర్ణలీలో మునీశ్వరః ౫౯
మాహురేశో విశుద్ధాత్మా యశస్వీ కీర్తిమాల్యవాన్
సవికల్ప స్సచ్చిదాభో గుణవాన్ సౌమ్యభావనః ౬౦

పినాకీ శశిమౌళిశ్చ వాసుదేవో దివస్పతిః
సుశిరా స్సూర్యతేజాశ్చ త్రిభంగిరోష్ఠ ఉన్నతః ౬౧

దశపద్మ స్త్రిశీర్షశ్చ లోకవ్యాప్తో ద్వీశుక్లవాన్
త్రిగాత్రశ్చ త్రితామ్రశ్చ త్రిలోకశ్చ త్రియంబకః ౬౨

చతురంగ స్త్రివర్ణశ్చ త్రికామో హంసవాహనః
చతుష్కళ శ్చతుర్దంష్ట్రో గతి శ్శంభుః ప్రియో మతః ౬౩

చతుర్గతి ర్మహాదంష్ట్రో వేదాంగీ చతురాననః
పంచసిద్ధో మహాయోగీ మహాద్వాదశగోఽనఘః ౬౪

చతుర్ముఖో నరతను రజేయశ్చాఽష్టదంశవాన్
చతుర్దశ సమద్వంద్వో ముకురాంకో దశాంశవాన్ ౬౫

వృషాంకో వృషభారూఢ శ్చంద్రతేజా స్సుదర్శనః
సామప్రియో మహేశాన శ్చిదాకారో నరోత్తమః ౬౬

దయావాన్ కరుణాపూర్ణో మహేంద్రో మాహురేశ్వరః
వీరాసన సమాసీనో రామో రామపరాయణః ౬౭

ఇంద్రో వహ్ని ర్యమః కాంతో నిరృతి ర్వరుణాలయః
వాయు శ్చంద్ర స్తథేశానో లోకపాలో మహాయశాః ౬౮

యక్షగంధర్వ నాగాశ్చ కిన్నర స్సిద్ధరూపకః
విద్యాధరశ్చాఽధిపతి శ్చారణః పన్నగేశ్వరః ౬౯

చండికేశ ప్రసన్నశ్చ ఘంటానాదరతః ప్రియః
వీణాధ్వని ర్వైనతేయో నారద స్తుంబురు ర్ఘనః ౭౦

వీణాప్రచండసౌందర్యో రాజీవాక్షశ్చ మన్మథః



చంద్రో దివాకరో గోపః కేసరీ సోమసోదరః ౭౧

సనక శ్శుకయోగీ చ నన్దీ షణ్ముఖరాగకః
గణేశో విఘ్నరాజశ్చ చంద్రాభో విజయో జయః ౭౨

అసితః కాలచక్రశ్చ తామసః కాలదండవాన్
విష్ణు శ్చక్ర త్రిశూలధ్రో బ్రహ్మదండో విరుద్ధకః ౭౩

బ్రహ్మస్వరూపీ సత్యేంద్రః కీర్తిమాన్ గోపతిర్భవః
వసిష్ఠో వామదేవశ్చ జాబాలిః కార్యరూపకః ౭౪

సర్వర్తురూపో మౌద్గల్యో మార్కండేయశ్చ కశ్యపః
త్రిజటో గార్గ్యరూపశ్చ చారువాసో మహోదయః ౭౫

త్వష్టా నిశాకరః కర్మ కశ్యప శ్చారురూపవాన్
జమదగ్ని స్సర్వరూప స్సర్వానందో యతీశ్వరః ౭౬

అశ్వరూపీ వైద్యపతి ర్గరకంఠోఽమ్బికార్చితః
చింతామణిః కల్పవృక్షో రత్నాబ్ధి రుదధిప్రియః ౭౭

మహామండూక రూపీ చ కాలాగ్నిసమవిగ్రహః
ఆధారశక్తిరూపీ చ కూర్మః పంచాగ్నిరూపకః ౭౮

క్షీరార్ణవో మహీరూపో వరాహశ్చేప్సితావనిః
ఐరావతోఽర్జునః పద్మో వామనః కుముదాత్మవాన్ ౭౯

పుండరీకః పుష్పదంతో మేఘచ్ఛత్రోఽభ్రచారకః
సితోత్పలాభో ద్యుతిమాన్ వ్యూఢోరస్క స్సురార్చితః ౮౦

పద్మనాభ స్సునాభశ్చ దశశీర్షా శ్శతోదరః
అవాఙ్ముఖః పంచవక్త్రో రక్షకాత్మా ద్విరూపవాన్ ౮౧

స్వర్ణమంటప సంచారీ వేదిస్థ స్సర్వపూజితః
సుప్రసన్నః ప్రసన్నాత్మా స్వభక్తాభిముఖో మృదుః ౮౨
ఆవాహిత స్సన్నిహితో వరదో జ్ఞానవాన్ స్థిరః
సాలగ్రావాత్మకో ధ్యేయో రత్నసింహాసనస్థితః ౮౩
అర్ఘ్యప్రియః పాద్యతుష్ట స్స్వజనార్చిత పాదుకః
పంచామృత స్నానవిధిః శుద్ధోదక సుసేవితః ౮౪
గంధాక్షతై స్సుసంప్రీతః పుష్పాలంకార భూషణః
అంగపూజాప్రియః శర్వో మహాకీర్తి ర్మహాభుజః ౮౫
నానాపూజావిశేషజ్ఞ స్సర్వనామస్వరూపకః
ధూపితో దివ్యరూపాత్మా దీపితో బహుదీపవాన్ ౮౬
బహునైవేద్య సంప్రీతో నీరాజన విరాజితః
సర్వార్థ రంజితో నంద స్సౌఖ్యవాన్ ధవళార్జునః ౮౭
విరాగో నిర్విరాగశ్చ పైశాచాంగో విభూతికః
ఉన్మత్తో భ్రాంతచిత్తశ్చ శుభచిత్త శ్శుభాకృతిః ౮౮
సురైరిష్టో లఘిష్ఠశ్చ బహిష్ఠో బహుదాయకః
మణిష్ఠ స్సుమహౌజాశ్చ బలిష్ఠ స్సుప్రతిష్ఠకః ౮౯
కాశీగంగాంబుమగ్నశ్చ కోల్హాశ్రీమంత్రజాపకః
త్రిపుండ్రాంకిత ఫాలాంక స్సర్వాంగాలిప్తభూతికః ౯౦
జ్యేష్ఠః శ్రేష్ఠో మహారుద్రః కాలమూర్తి స్సునిశ్చయః
ఊర్ధ్వ స్సమూర్ధ్వలింగశ్చ హిరణ్యో హేమలింగవాన్ ౯౧
సువర్ణః స్వర్ణలింగశ్చ దివ్యమూర్తి ర్వనస్పతిః



దివ్యలింగో భవో భవ్యో సర్వలింగశ్చ సర్వశః ౯౨
శివలింగ శ్శివమయో జ్వలితోజ్జ్వలలింగవాన్
ఆత్మా చైవాఽఽత్మలింగశ్చ పరమో లింగపారగః ౯౩
సోమ స్సూర్యో లింగపాణిః కరపాత్రః పవిత్రవాన్
సద్యోజాత స్తమోరూపో భవోద్భవ అనీశ్వరః ౯౪
తత్స్వరూపశ్చ సవితా వరేణ్యశ్చ ప్రచోదనః
దూరదృష్టిర్ దూరగతో దూరశ్రవణ తత్పరః ౯౫
యోగపీఠ స్థితో విద్వాన్ నమస్కారిత రాసభః
నమస్కృతః పునశ్చాఽపి వజ్రాకృతి రతీక్షణః ౯౬
జ్వలన్ముఖః పతిర్వాణీ సఖడ్గో ద్రావితప్రజః
పశుఘ్నశ్చ రసోన్మత్తో రసోర్ధ్వ ముఖరంజితః ౯౭
రసప్రియో రసాత్మా చ రసరూపో రసేశ్వరః
రసాధిదైవతో భూమా రసాంగో రసభావనః ౯౮
రసమయో రసజ్ఞశ్చ రసేంద్రో రసపూజితః
రససిద్ధ స్సిద్ధరసో రసద్రవ్యో రసోన్ముఖః ౧౦౦
రసాంక్తో రసాపూర్ణో రసదో రసికో రసః
గంధకాదస్తాలకాదో గౌరీస్ఫటిక సేవనః ౧౦౧
కాయసిద్ధః కాయరుచిర్ బభ్రుకాయశ్చ కాయవాన్
అభేదీ జనకర్తా చ శంఖచక్రగదాధరః ౧౦౨
కృష్ణార్జున కిరీటీ చ శ్రీకృష్ణార్జున కంచుకః
మృగరూపీ మృగేంద్రశ్చ గజరూపో గజేశ్వరః ౧౦౩

దృఢవ్రత స్సత్యవాదీ కృతజ్ఞో బలవాన్ బలః
గుణవాన్ వీర్యవాన్ దాతా కృతశోభీ దురాసదః ౧౦౪

సుచరిత్రో భూతహిత స్సమర్థశ్చాఽణ్డనాయకః
సంపూర్ణదృష్టి రక్షుద్రో జనైక ప్రియదర్శనః ౧౦౫

నియతాత్మా పద్మధరో బ్రహ్మవాన్ స్థానసూచకః
ఉంఛవృత్తి రవీక్షశ్చ రాజయోగీ సుమాలికః ౧౦౬

సుకుమారో జరాహీన శ్చోరఘ్నో మదిరేక్షణః
సుపాదః స్వంగులీకశ్చ సునాభో జఘనోత్తమః ౧౦౭

సుపార్శ్వ స్సుస్తనో నీల స్సువక్షా శ్శుభజానుకః
నీలగ్రీవో మహాస్కంధ స్సుభుజో దివ్యజంఘకః ౧౦౮

సుహస్తరేఖో లక్ష్మీ వాన్ దీర్ఘపృష్ఠశ్చ నిశ్చలః
బింబోష్ఠ శ్శుభదంతశ్చ విద్యుజ్జిహ్వా స్సుతాలుకః ౧౦౯

దీర్ఘనాస స్సుతామ్రోష్ఠ స్సుకపోల స్సుకర్ణకః
ఉన్మీలితో మీలితశ్చ విశాలాక్షశ్చ సుభ్రుకః ౧౧౦

సుభ్రూమధ్య స్సుఫాలశ్చ సుశిరా నీలలోమకః
విశాఖో గ్రామణీ స్కంద శ్శిఖిపర్ణో విభావసుః ౧౧౧

కైలాసేశో విచిత్రజ్ఞో వైకుంఠేంద్రో విచిత్రకః
మానసేంద్ర శ్చక్రవాళో మహేంద్రో మందరాధిపః ౧౧౨

మలయో వింధ్యరూపశ్చ హిమవాన్ మేరురూపకః
సువేలాచల రూపాత్మా మైనాకో గంధమాదనః ౧౧౩

వింధ్యాచలశ్చ వేలాద్రిః శ్రీశైలః కర్కవాసకః



నాగాచల శ్చిత్రకూటో దుర్వాసాః పర్వతాత్మకః ౧౧౪

యామునః కృష్ణవేణీశో భద్రేశో గౌతమీపతిః
గోదావరీశో గంగాత్మా శోణకః కౌశికీపతిః ౧౧౫

నర్మదేశశ్చ కావేరీతామ్రపర్ణీచరో జటీ
సరిద్రూపో నదాత్మా చ సముద్ర స్సరిదీశ్వరః ౧౧౬

హ్లాదినీశః పావనీశో మాలినీశ స్సుచక్షుమాన్
సీతానదీపతిస్సింధుర్దేవేశ స్సురసాపతిః ౧౧౭

లవణేక్షు క్షీరనిధి స్సుధాబ్ధి స్సర్పిరంబుధిః
దధ్యబ్ధి శ్శుచిజాలాబ్ధి స్తత్త్వరూపో ధనాధిపః ౧౧౮

భూపాల మధురాగజ్ఞో మాళవీరాగకోవిదః
గూఢక్రియాజ్ఞః శ్రీరామో నానా రాగార్ణవాంతగః ౧౧౯

వేదాదిరూపో హ్రీంరూపో హ్రాంరూపో క్లీంవికారకః
భ్రంమయః క్లీంమయః ప్రఖ్యో హంమయః క్రోంమయో భటః ౧౨౦

ఛ్రీంమయో లుంమయోగాంగో రాంమయః ఖం మయః ఖగః
ఘంమయో జంమయశ్చాంగో విచ్ఛంగో బీజ జంమయః ౧౨౧

ఉంకర ష్టోంకరష్టంగో డంకరో ఢంకరోఽణుభాక్
టంఖరస్తుంగో ద్రాంముద్రో ద్రీంముద్రారూపకసుధీః ౧౨౨

దక్షో దండీ దానవఘ్న స్తథాఽతిద్వంద్వవాన్ మదః
ధంరూపో నంస్వరూపశ్చ పంకజాక్షశ్చ కంమయః ౧౨౩

బ్రహ్మేంద్రో మధుభోక్తా చ మందరేతాశ్చ మంమయః
రాం మయో రింకరో రంగో లంకరో వంమయస్కరః ౧౨౪

శంకర షణ్ముఖో హంస స్సంకరః క్షంకరః క్షయః
ఓమిత్యేకాక్షరాత్మా చ సర్వబీజ స్వరూపకః ౧౨౫
శ్రీకరః శ్రీపదః శ్రీశః శ్రీనిధిః శ్రీనికేతనః
పురుషోత్తమ స్సుఖో యోగీ దత్తాత్రేయో హరిప్రియః ౧౨౬
సత్యయుక్త స్సదాయోగీ నిరంతర తపసోఽధిపః
పురుషోత్తమో యతిశ్రేష్ఠో దత్తాత్రేయ స్సుఖాత్మవాన్ ౧౨౭
వశిష్ఠో వామదేవోఽన్యో దత్తః పురుష ఈశ్వరః ౧౨౮

*॥ ఓం శ్రీదత్తః పురుష ఈశ్వర ఓం నమ ఇతి ॥*

## అథ ఉత్తరపీఠికా

శ్లో॥ య ఇదం శృణుయాన్నిత్యం బ్రహ్మసాయుజ్యమాప్నుయాత్ ।
స యావత్తిష్ఠతే యస్మిన్ తావత్తిష్ఠతి తత్సుఖీ ॥ ౧౨౯

**తాత్పర్యము :** ఈ దత్తాత్రేయ సహస్రనామ స్తోత్రమును ప్రతిదినమున్ను విను వాఁడు భూమిపై జీవించియున్నంతకాలము సుఖియై యుండుటయే కాక తదనంతరము బ్రహ్మలోకమును పొందును.

శ్లో॥ భుక్తిర్ముక్తిః కరస్థేఽస్య నాఽత్ర కార్యా విచారణా ।
ఆయుష్మత్పుత్రపౌత్రాంశ్చ దత్తాత్రేయో దదాతిహ ॥ ౧౩౦

**తాత్పర్యము :** అట్టివానికి భుక్తియు, ముక్తియు చేతిలోననే యుండును. వానికి శ్రీ దత్తులవారు దీర్ఘాయుష్మంతులైన కొడుకులను, మనుమండ్రను ప్రసాదించగలరు. ఇం దనుమానము లేదు.

శ్లో॥ ధన్యం యశస్యమాయుష్యం పుత్రారోగ్యవివర్ధనమ్ ।
కరోతి లేఖనాదేవ పరార్థం వా న సంశయః ॥ ౧౩౧

**తాత్పర్యము :** ఈ స్తోత్రమును వ్రాసినంతమాత్రముననే ఇది ధనమును, కీర్తిని, ఆయుర్దాయమును, కొడుకు-కూఁతులకారోగ్యమును అనుగ్రహించును. ఇం దనుమానము లేదు.

శ్లో॥ యః కరోత్యుపదేశం చ దత్తనామ సహస్రకమ్ ।
స చాఽపి యాతి సాయుజ్యం శ్రీమాన్ ధీమన్న సంశయః ॥ ౧౩౨

**తాత్పర్యము :** ఈ స్తోత్రము నితరుల కుపదేశమిచ్చువాఁడు కూడ ఇహలోక

మునందు భాగ్యవంతుఁడై ఆముష్మికమున వైకుంఠపదమును ప్రాపించును. ఇం దనుమానము లేదు.

శ్లో॥ పఠనాచ్ఛ్రవణాద్వాఽపి సర్వాన్ కామా నవాప్నుయాత్ ।
ఖేచరత్వం కార్యసిద్ధిం యోగసిద్ధిమవాప్నుయాత్ ॥ ౧౩౩

**తాత్పర్యము :** దీనిని నిరంతరము చదువుట వలనను, వినుట వలనను మనుష్యుని కోరికలన్నియు తీఱును. ఆతని పనులు జయప్రదముగా నెఱవేఱును. దీని ప్రభావముచే నాతఁ డాకాశ గమన విభూతిని మఱియు యోగ పూర్ణత్వమును సహితము పడయఁగలఁడు.

శ్లో॥ బ్రహ్మరాక్షస వేతాళైః పిశాచైః కామినీముఖైః ।
పీడాకరైర్ దుఃఖకరైర్ దుష్టగ్రహైర్న బాధ్యతే ॥ ౧౩౪

**తాత్పర్యము :** దీనిని సదా పారాయణము చేయువాఁడు దుఃఖములను గలిగించునట్టి బ్రహ్మరాక్షసుల చేతను, వేతాళాదుల చేతను, కామినీ, శాకినీ, ఢాకినీ ఇత్యాది పిశాచుల చేతను, పాపగ్రహదశల చేతను బాధింపఁబడడు.

శ్లో॥ దురావాసోఽపి ముచ్యేత సకృదుచ్చారణేన తు ।
యస్మిన్ దేశే స్థితం చైతత్ పుస్తకం దత్తనామకమ్ ॥ ౧౩౫
శ్లో॥ పంచయోజనవిస్తారం రక్షయేన్నాత్ర సంశయః ।

**తాత్పర్యము :** చెఱసాలలో నున్నవారు ఒక్కసారి ఈ స్తోత్రమును చదివినను బంధవిముక్తులగుదురు. ఈ పుస్తకమున్న చోటునుండి ఐదు యోజనముల పరిధి వఱకు నున్న జనులందఱు కాపాడఁబడుదురు.



సర్వబీజ సమాయుక్తం స్తోత్రం నామసహస్రకమ్ ॥ ౧౩౬
శ్లో॥ సర్వమంత్రస్వరూపం చ దత్తాత్రేయ స్వరూపకమ్ ।
ఏకవారం పఠిత్వా తు తామ్రపాత్రే జలం స్పృశేత్ ॥ ౧౩౭
శ్లో॥ పీత్వా చ సర్వరోగైస్స ముచ్యతే నాఽత్ర సంశయః ।

**తాత్పర్యము :** ఈ దత్త సహస్రనామ స్తోత్రమన్ని బీజమంత్రములతోఁ గూడినది. అన్ని మంత్రములకున్ను మూర్తీభావమై సాక్షాత్తుగా దత్తాత్రేయరూపమే అయినటువంటిది. దీని నొకమారు చదివిన పిదప రాగిపాత్రలోని నీటిని తాఁకి, అనంతరము దానిని తాఁగినచో అన్నిరోగముల నుండి విముక్తుఁడగును.

శ్లో॥ స్త్రీవశ్యం నరవశ్యం చ రాజవశ్యం జయావహమ్ ॥ ౧౩౮
శ్లో॥ సంపత్ ప్రదం మోక్షప్రదం పఠేన్నిత్యమతంద్రితః ।
హ్రియతేఽస్మిన్ ప్రపంచార్థో వైరశోకాదికారకః ॥ ౧౩౯

**తాత్పర్యము :** పురుషులు దీనిని పారాయణము చేసినచో వారికిష్టమైన స్త్రీలు వశమగుదురు. స్త్రీలు చేసినచో వారికిష్టమైన పురుషులు వశమగుదురు. దీని మహిమ వలన ప్రభుత్వజనులు అనుకూలించెదరు. మానవునికి లోకయాత్ర వలన గలుగు ద్వేషశోకాదులు ఉపశమించును.

శ్లో॥ పఠనాత్తు ప్రసన్నోఽహం శంకరోదార బుద్ధిదః ।
భవిష్యామి న సందేహః పఠనాత్ ప్రాతరేవ హి ॥ ౧౪౦

**తాత్పర్యము :** ఓయీ శంకరా ! దీనిని ప్రాతఃకాలముననే పారాయణ చేయు

వారికి నేను తప్పక ప్రసన్నుఁడనై గొప్ప మేధావైశారద్యమును ప్రసాదింపఁగల వాఁడను. ఇందు సందియము లేదు.

శ్లో॥ ఉపదేక్ష్యే సర్వయోగాన్ లంబికాది విశేషితాన్ ।
దత్తాత్రేయస్త్వేవముక్త్వా స్వప్నేచాఽన్తరధీయత ॥ ౧౪౧
శ్లో॥ స్వప్నాదుత్థాయ ఝటితి శంకరో విస్మయం గతః ।

**తాత్పర్యము :** అట్టివారికి నేను లంబికాయోగాది విశేషయోగములన్నియు ఉపదేశింపఁగలను. శ్రీ దత్తాత్రేయస్వాములవారీ విధముగా కలలో ఆనతిచ్చి అంతర్హితులైరి. అంతట శంకరుఁడు నిద్రనుండి మేలుకొని తనకు వచ్చిన కల కాశ్చర్యము నొందినవాఁడాయెను.

స్వప్నోపదిష్టం తత్ స్తోత్రం దత్తాత్రేయేణ యోగినా ॥ ౧౪౨
శ్లో ॥ సహస్రనామకం దివ్యం పఠిత్వా యోగవాన్ భవేత్ ।
జ్ఞానయోగం యతిత్వం చ వరచిత్తప్రకాశనమ్ ॥ ౧౪౩
శ్లో॥ బహువిద్యాః ఖేచరత్వం దీర్ఘాయుస్తత్ప్రసాదతః ।

**తాత్పర్యము :** యోగిరాజైన దత్తాత్రేయులవారు స్వప్నోపదేశము గావించిన ఈ దివ్యమగు సహస్రనామస్తోత్రమును చదివినవాఁడు యోగసిద్ధి బొందును. ఆతనికి జ్ఞానయోగము సహితము సిద్ధించును. ఆతని మనస్సు వికాసమును బొందును.నానా లౌకిక-పారలౌకిక విద్యలందు ప్రావీణ్యమే కాక ఆకాశగామి పాటవమున్ను, దీర్ఘాయుర్దాయమున్ను ప్రాప్తించును.



తదారభ్య భువి శ్రేష్ఠః ప్రసిద్ధ శ్శంకరోఽభవత్ ॥ ౧౪౪

**తాత్పర్యము :** శ్రీ స్వాములవారు ఆనతిచ్చిన చొప్పున శంకరుఁడు దీనిని పారాయణము చేయుట కారంభించి యోగిశ్రేష్ఠుఁడై ప్రసిద్ధిని పొందెను.

